# వాస్తు సంగ్రహము

- శ్రీ మద్దూరి శ్రీరామమూర్తి కవి



mohan
PUBLICATIONS
ఆధ్యాత్మిక గ్రంథనిలయం

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | అవతారిక | 08 |
| 2. | షష్ఠంతములు | 10 |
| 3. | ఇండ్లుకట్టుటకు మాసనిర్ణయము | 12 |
| 4. | సౌరమాస ఫలంబుల వివరణము | 13 |
| 5. | పక్షఫలములు, పక్షద్వయనిర్ణయము, తిథిఫలనిర్ణయము | 14 |
| 6. | వారఫలము, నక్షత్రఫలము | 15 |
| 7. | యోగకరణఫలంబులు, గ్రహచార ఫలంబులు | 15 |
| 8. | కుజచార ఫలంబులు, కుజచార దోషపరిహారములు బుధ గురు చార ఫలంబులు | 16 |
| 9. | శుక్ర, శని రాహుచారములు | 18 |
| 10. | వర్గేశ్వర ఫలములు | 19 |
| 11. | లగ్నఫలములు, లగ్నగత గ్రహఫలంబులు వర్గారూఢము | 19 |
| 12. | నామరాశినిజూచు లక్షణము | 23 |
| 13. | గ్రాహచేతర సగంధ స్వరూపంబులు | 25 |
| 14. | భూప్రార్థన, బలివిధి, భూతోచ్చాటనము | 25 |
| 15. | జలావర్త లక్షణములు | 26 |
| 16. | హస్తకమ్మి నిర్ణయము | 27 |
| 17. | ప్రాక్సాధన శంకులక్షణము, ప్రాచీసాధనము | 29 |
| 18. | సూత్రలక్షణము, శంకుగూటమునకు | 30 |
| 19. | సూత్రమును బట్టులక్షణము, శంకు భగ్నమైనందులకు | 31 |
| 20. | శల్యపరీక్ష | 32 |
| 21. | గుణావర్త లక్షణము | 38 |
| 22. | జలజగాలి లక్షణము | 38 |
| 23. | ఏకాదశవర్గు | 39 |
| 24. | ఆయఫలంబులు | 42 |

25. తిథి ఫలములు 43
26. వారఫలములు, నక్షత్రఫలములు 44
27. అనకూలమైన యోగములు 45
28. కరణఫలములు, అంశఫలములు, ఆయుస్సుఫలము 46
29. లగ్నము, రాశికూటములు 49
30. రాశ్యధీశకూరసౌమ్య వర్ణేశ్వర నిర్ణయము 50
31. నవవర్గ 50
32. ఫలితార్థము 51
33. స్థానబలము, తారాబలము 52
34. వేధకూటము 54
35. గ్రహమిత్రత్వములు 55
36. రాశ్యధీశ్వరఫలంబులు, గణకూటము 56
37. గణకూటఫలంబులు, వర్ణకూటము
వర్ణకూట ఫలంబులు 57
38. యోని కూటము 58
39. యోనికూటఫలంబులు, మాస క్రమవాస్తు పురుషనిర్ణయం 59
40. సంక్రాంతి వాస్తుపురుష నిర్ణయం 60
41. వాస్తుపురుష నాభీస్థాన నిర్ణయము, 61
శంకుస్థాపన జాతఫల నిర్ణయము 61
42. నక్షత్ర వృక్షములు 63
43. గృహనిర్మాణమునకు యుపయుక్తమగు వృక్షములు 66
44. శంకుస్థాపన లక్షణము 67
45. తారాభేదములు తెలియు క్రమము 68
46. గృహకర్ణికా చక్రము 69
47. ఘటికానిర్ణయము 70
48. లగ్నప్రమాణ నిర్ణయము, చరస్థిరాది రాసిస్వభావములు
49. గ్రహముల యుచ్ఛనీచస్థానవివరము, 71
కేంద్ర త్రికోణవివరములు 72

50. గ్రహవీక్షణములు, గురు శుక్రాదుల
బాల్యవృద్ధత్వ నిరూపణము 73
51. స్తంభ ప్రతిష్టకు లగ్నములు 74
52. శంకుస్థాపన కుత్తమ సమయములు 75
53. శంకుదారు ప్రమాణాదికము, శంకునిర్మాణము 76
54. శంకుస్థాపనము, దిగ్రాసి నిర్ణయము 78
55. కర్తరాశి కనుకూలమైన ద్వారములు 79
56. అష్టభాగ ద్వార నిర్ణయము 80
57. ద్వారబంధలక్షణము 81
58. ద్వారబంధములు నిలుపుటకు 83
59. భిత్తి ప్రమాణములు 84
60. భిత్తివిరుగుటకు, కిటికీలకు 85
61. స్తంభ ప్రతిష్ఠకు 85
62. స్తంభ గ్రహశుద్ధి 87
63. వివాహవేదికాస్తంభ లక్షణము 90
64. లగ్నగత గ్రహఫలములు 90
65. రాజయోగము 91
66. గృహోన్నత సూత్రము 95
67. త్రిశాల లక్షణము 97
68. చతుశ్శాల 98
69. అష్టభాగ గృహలక్షణము 100
70. మధ్యగృహ నిర్ణయము 101
71. నాట్యశాలాలక్షణము, మల్లశాలా లక్షణము
అష్టవాటములకు లక్షణము 103
72. వటువేది లక్షణము, వివాహవేది లక్షణము
నూయి త్రవ్వుటకు 106
73. ఉద్యానవన లక్షణము 107
74. రోలునిలుపుటకు, కుదుళ్ళు అరుగు, క్రొత్తపొయ్యికి 108
75. మంచములకు పీటలకు 109

# వాస్తుసంగ్రహము

చ. శ్రీమహిళామనోవిభుడు - చిన్మయమూర్తి సమస్త దేవతా
గ్రామణివారిజాస నసు - రస్తవనీయపదారవిందుఁడు
ద్ధామయశోధురంధరుఁడు తామరసాక్షుఁడు పేరు సోమల
గ్రామనివాసుఁ డాశ్రితశరణ్యుడు - కృష్ణుఁడు మమ్ము బ్రోవుతన్.

**తా. లక్ష్మి విభుండును, శుభాకారుండును సమస్త దేవతల చేతను బ్రహ్మచేతను పూజింపబడు పదపద్మములు కలవాడును యశంబుచే నలరారువాడును ఆశ్రితజన సులభుండును నగు శ్రీకృష్ణుడు మమ్ము రక్షించుగాక.**

క. నిరతము విద్వత్సంగతి
దిరముగదద్గ్రంధమహిమ - దెలియుటకతనన్
విరచింతు బద్యఫణతుల
సరసంబగువాస్తు సార - సంగ్రహమవనిన్.

**తా. నిరంతరమును విద్వాంసులతో స్నేహభావమున మెలగు చుండుటవలనను గ్రంథములయొక్క మహిమాతిశయములు తెలిసి నందుచేతను ఆంధ్రమున పద్యరూపమున వాస్తు సార సంగ్రహమను పేరుతో నీ గ్రంథమును రచించుటకు బూనితిని.**

సీ. శ్రీకృష్ణ పదభక్తి - సేవాధురీణండ
వాసిష్ఠగోత్ర సం-భవుడఘనుడు
ననుపమ నాశ్వలా - యన మౌని సూత్రుఁడ
విద్వత్కవీశ్వర - వినయపరుడ

శ్రీమంతుఁడనుపేరు – సోమలరాజుల
వంశవార్ధికినిజై – వాత్రుడగును
గమనీయగుణకీర్తి – గణపరాణ్మంత్రికి
బౌత్రుండ బరమ ప – విత్ర చరిత

గీ. మల్లమకు వెంగనామాత్య – మణికిసుతుడ
సకలసిద్ధాంతగణిత శా – స్త్రజ్ఞులెంచ
వాస్తుశాస్త్రంబుగావించి – వార్తగాంచి
మహినిచెలువొందు గణపయా – మాత్యకవిని.

ఈ సీసపద్యమున నీ గ్రంథ నిర్ణేతయైన గణపయామాత్యుఁడు దన వంశ వర్ణనము గావించి యున్నాఁడు.

ఉ. సారసమైన వాస్తువును – సహ్యత గానొనరించిచేసెదన్
గారవమొప్ప గూర్చెదను – గూర్పగ నెంతటివాడనైన నా
నేరిచినట్లయొక్క కృతి – నిర్మితిజేసెదనందు నేరుపు
ల్నేరములుంగ్రహించి కరు – ణింపదగుం గవులార మ్రొక్కెదన్.

**తా. వాస్తుశాస్త్రమును రచించుటకు బూనుకొంటిని. కాని యట్టి యుత్తమోత్తమ గ్రంథము రచించుటకు నేనెంతటివాడను. అయిన నానేర్చినయట్లొనరించెదను. కావున బుధోత్తములైన పండితు లిందుగల తప్పులను మన్నింతురుగాక.**

గీ. మిత్రులైనట్టి నిచ్చన – మెట్ల శ్రీహ
రియు యద్దానికొండ మం – త్రియును భయ
భాషలను వాక్సహాయులై – ప్రబలునపుడు
దగు కృతియొనర్చటకు నసా – ధ్యంబుగలదె

**తా. నాకు స్నేహితులైన నిచ్చనమెట్ల శ్రీహరియు, యద్దాని కొండ మంత్రియు సహాయము చేయుచుండ నీకృతి యొనర్చుటసాధ్య మగునా?**

క. వాస్తగతుల్బహు విధముల
విస్తారమొనర్పగ్రంథ – విస్తారమగున్

**బ్రాహ్మణజాతి : వృశ్చికము, కర్కాటకము, మీనము.**

**క్షత్రియజాతి : ధనుస్సు, సింహము, మేషము**

**వైశ్యజాతి : కన్య వృషభ మకరంబులు**

**శూద్రజాతి : తులా కుంభ మిధునములు**

## వర్ణకూట ఫలంబులు

గీ. అధికజాతివారి – కధమసంగతిమేలు
అధములకనుబొసగ – దధికజాతి
సమతవర్ణమైన – సమ్మతంబగునాల్గు
కులములకును దంప – తులకుబోలి.

**తాత్పర్యము సులభము.**

## యోని కూటము

సీ. అశ్విని శతతార – లశ్వముల్ స్వాతి హ
స్తలు మహిషంబులు – సరవితోడ
నలరు పూర్వాభాద్ర – యాధనిష్టయుహరు
ల్భరణిరేవ తులవి – కరులు దలప
అభిజిత్తు మరియుత్త – రాషాఢ ముంగిసల్
రోహిణి మృగశీర్ష – ల్రూఢినహులు
నరను తాశ్లేషపు – సర్వసు ల్పిల్లులు
మొగిమఖ పుబ్బలు – మూషికములు
సరవిపూర్వాషాఢ – శ్రవణముల్ కోతులు
పుష్యకృత్తిక జలం – బులు ధరిత్రి
తనరవిశాఖచి–త్తలు పెద్దపులులుత్త
రాభాద్రలుత్తర – లగునురభులు
మూలయు నార్ద్రయు – లీలతో శునకముల్
జ్యేష్ఠానురాధలు – సెలగితేళ్లు

గీ. మొదలు జెప్పిన రుక్షముల్ - బోతులెల్ల
నవల జెప్పిన వెల్లను - నగునుపెంట్లు
హయము నెనుముహరియు -హస్తియువైరులు
ముంగిపామునోతు-మూషికంబు
హరియు మేకపులియు-నావును శునకంబు
లేడి వైరిలగుట - గూడదభవా

**తా. అశ్విని శతభిషలు గుర్రములు, స్వాతిహస్తలు ఎనుములు. పూర్వాభాద్ర ధనిష్ఠలు సింహములు. భరణిరేవతులు యేనుగులు. ఉత్తర ఉత్తరాషాఢ అభిజిత్తులు ముంగిసలు, రోహిణిమృగశిరలు పాములు, ఆశ్లేష పునర్వసులు పిల్లులు, మఖపుబ్బలు యెలుకలు, పూర్వాషాడ శ్రవణంబులు కోతులు. పుష్య కృత్తికలు మేకలు, విశాఖ చిత్తలు పులులు, ఉత్తరోత్తరాభాద్రలు ఆవులు. మూలార్ద్రలు శునకములు, జ్యేష్ఠానురాధలు జింకలు. ఈ జంటలలో మొదటిది మగదిగను, రెండవది స్త్రీగను గ్రహించవలయును. వైరముగల జంతువుల నక్షత్రములు సమకూడకుండవలయును.**

## యోనికూట ఫలంబులు

క. గ్రహమైత్రి మహీసురులకు
మహిపతులకు గణముమైత్రి - మరి వైశ్యులకున్
విహితముగవర్ణమైత్రియు
సహజము శూద్రులకు యోని - సంగముకృష్ణా

**తా. బ్రాహ్మణులకు గ్రహమైత్రియు, రాజులకు గణమైత్రియు, వైశ్యులకు వర్ణకూటమును శూద్రులకు యోనికూటమును చూడవలయును.**

## మాసక్రమవాస్తు పురుషస్థితి నిర్ణయము

సీ. ఉర్వ్యాభాద్రపదాశ్వ - యుజ కార్తికంబుల
నలవాస్తు ప్రాగ్దిశ - తల (గ) డౌను

## గ్రహవీక్షణములు

గీ. పదిటమూడవచోటను - పాదదృష్టి
యర్ధదృష్టియౌ తొమ్మిది - యైదుచోట
నాల్గు నెనిమిదినెన్నగ - నల(త్రిపాద
దృష్టిసప్తమమున పూర్ణ - దృష్టికృష్ణ.

## గ్రహదృష్టి ఫల నిర్ణయము

ఆ.వె.పాద దృష్టి శనికి - బలవంతమైయుండు
నర్ధ దృష్టిగురున - కధికమగును
చెలిమిమూడుపాద - ముల దృష్టికుజునకు
యితరులకును పూర్ణ - దృష్టిబలము

**తాత్పర్యము సుబోధకము.**

## గురుశుక్రాదుల బాల్యవృద్ధత్వ నిరూపణము

క. రమణన్ గురునకునుదయా
స్తమయములన్ బాల్యవృద్ధతలు నొకపక్షం
బమరున్మశికిని వృద్ధ
త్వము(త్రిదినములు తదర్ధత బాల్యమగున్.

**తా. గురునకు నదుయకాలముమొదలుగ 15 దినములవర కును బాల్యావస్థ, గురుడస్తమయము పొందుటకు ముందు 15 దినములు వృద్ధత్వముగలిగియుండును. చం(ద్రునకు మాసాంతమున మూడు దినములు వృద్ధత్వమనియు, మాసాదిని 1 1/2 దినము బాల్యమనియు తెలియవలయును.**

గీ. ఉశనునకు నెన్న(బ్రాక్పశ్చి - మోదయముల
బాల్యమగుమూడుదినములు - పదిదినములు
యస్తమయవేళ వృద్ధత్వ - మగునుపక్ష
మైదుదినములు మునిమతం - బబ్జనాభ.

**తా. శుక్రుడు తూర్పున నుదయించినది మొదలు 3 దినముల వరకు బాల్యము, శుక్రుడుపశ్చమమున నుదయించిన 10 దినముల వరకు బాల్యము, శుక్రుడు తూర్పున నస్తమయమగుటకు ముందుగ 15 దినములో వృద్ధత్వము, పశ్చమమున నస్తమయమగుటకు ముందుగ 5 దినము (అయిదు) లును వృద్ధ్వము, వీనిని సర్జించి కాని శంకుస్థాపన చేయకూడదు.**

## స్తంభప్రతిష్ఠకు లగ్నములు

గీ. క్రూరులారింటమూటను – జేరియున్న
శుభులు చూచిన నుండిన – సూర్యభౌము
లగ్నయంశంబువెడలించి – రరిచరములు
వదలస్థిరములు ద్విస్వభా – వములు మేలు.

**తా. క్రూరగృహములు 3,6,స్థానములనున్నను శుభులు లగ్న మందుండినను లేక చూచినను, యినకుజాంశలువర్జించి స్థిరరాసుల యందు స్తంభప్రతిష్ట చేయవలయును, చరరాసులు పనికిరావు, ద్విస్వ భావరాసులుకూడ కొలదిగా మేలనియే చెప్పవచ్చును.**

సీ. పాపగ్రహంబులు – పదునొకడింటను
నారిటమూడింట – నమరశుభము
అవిరెంటకేంద్రంబు – లందుద్రికోణంబు
లందులనుండిన – జెందుకీడు
తెలియంగ సౌమ్యులు – ద్విత్రికేంద్రంబుల
(వరలిన సౌఖ్యంబు) – భద్రమగును
అష్టమవ్యయముల – నమరనేగ్రహమున్న
శుభులులగ్నమునిచ్చ – చూడమేలు

మరియు స్వోచ్ఛలందు – మైత్రిరాశులయందు
సొరిదిస్వాలయముల – సూర్యుండాది
గ్రహములెల్ల శుభము – కల్గించుకర్తకు
నుచితమైనచోట – నొప్ప కృష్ణ.

## వివాహవేదికా స్తంభ లక్షణము

సీ. మృగపతిత్రయమున - మిహిరుండు నెలకొన్న
హరునికోణంబున - నమరవలయు
నళికత్రయంబున - హరిదశ్వుడుండిన
ననిలకోణమునందు - నునుపవలయు
కలశత్రయంబున - గమలాపుడుండిన
దైత్యకోణాదిగా దలపవలయు
వృషభత్రయంబున - నుష్ణదీధితియున్న
జ్వలనదిశాదిగా - దెలుపవలయు
గీ. ధరణి పరిణయవేదికా - స్తంభ సమితి
నిలుపుటకు వాస్తు శాస్త్రోక్త - నిర్ణయంబు
గాక వేరొక్క విధమున - ఘాతమయిన
సంపదలు లేక హానియా - దంపతులకు !

**తా. సింహ కన్య తులా యీ మూడు రాశులను సూర్యుడు సంచరించుచున్న వివాహవేదికా స్తంబమును ఈశాన్య దిక్కునను, వృశ్చికమకర ధనుస్సుల మూడింటిలో దేనియందు సూర్యుడున్నను వాయవ్యమునందును, కుంభమీన మేషముల సూర్యుడు చరించు చున్న నైరుతిదిక్కునను, వృషభమిధున కర్కాటకముల సూర్యుడుండ ఆగ్నేయమునను వివాహవేదికాస్తంభమును ప్రతిష్టచేయవలయును.**

## లగ్న గత గ్రహ ఫలములు

క. పరమలగ్నమునందు గీ - ష్పతివసింప
కంబములు నిల్పబుధుడు ల-గ్నముననున్న
కెరుపరచి లగ్నమున శుక్రు - డెనసినప్పు
డిండ్లు గప్పిన వహ్ని ద-హింపదభవ.

**తా. గురుడున్న లగ్నమున శంకుస్థాపనమును, బుధుడున్న లగ్నమున వెన్ను నెత్తుటయును, శుక్రుడున్న లగ్నమునపై కప్పువేయు టయు చేయవలయును. ఇట్లుచేసిన యా గృహమున కగ్నిభయముం డదు.**

క. జలరాసుల శనియుండగ
ఆ లగ్నమునందు దొమ్మి - దైదిటచంద్రుం
డలకవి వారమునగృహ
ములుగట్టిన వహ్నిబాధ - బొందదు కృష్ణా.

**తా. జలరాశియందు చంద్రుడున్న నాలగ్నమునందైనను, లేక లగ్నమునకు తొమ్మిదైదుస్థానముల చంద్రుడున్న యాగృహమున కగ్ని భయమెప్పుడును కలుగకుండును.**

గీ. చంద్రుడేనియు గురుడేని - సరవివినుడు
రాశిశంకువు నిల్పియా - రౌహిణేయు
డున్న రాశిని పరమెత్తి - యుశనుడున్న
రాశిగప్పిన యిండ్లు ని-ర్భయము కృష్ణ.

**తా. చంద్రుడుగాని గురుడుగాని లగ్నముననుండగా స్తంభ ప్రతిష్టయు, లగ్నమున బుధుడుండ వెన్నుగాడి యెత్తియు శుక్రుడున్న లగ్నమున కప్పువేసినను యగ్నిభయముండదు.**

## రాజయోగము

మ. గురువారాంచితకర్కటే ఝషల స-త్కోదండలగ్నంబునన్
గురుశుక్రుల్ వసియించువేళ గృహముల్ - కోర్కెల్దగన్ గట్టినన్
ధరతద్గేహమునన్ జనించిన సుతు - ల్ధాత్రీలాధీశులై
వరభాగ్యోన్నతి పుత్రపౌత్ర మహిమన్ - వర్తింతు రెల్లప్పుడున్.

**తా. గురువారమున కర్కాటక ధనుర్మీన లగ్నంబులలో నెందు నైనను గురుడుకాని శుక్రుడుగాని యుండగా నాలగ్నమున గృహ మున కట్టినయెడల నా గృహమున జన్మించినవాడు పుత్రపౌత్రాదు లతో తులతూగువాడై రాజ్యభోగముల ననుభవించుచుందురు.**

క. ద్విశరీరమ్ముల వశు
లై శుభులున్నమేలు - లారయపదిటన్

## వటువేదిక లక్షణము

గీ. ఎనిమిదడుగుల నిడువుతో - నెనయ వెలుపు
పాదషట్కముతోగూర్చి-పరగజానె
దున్నతము వేదికయొనర్ప-జెన్ను మిగిలి
వెలయు శాస్త్రంబు ధరవేది కరకు గృష్ణ !

**తా. వటువేదిక యరుగు నిపుడు రెండు హస్తములును, నొక హస్తము వెడలుపును, జానెడు యెత్తునుగా యేర్పరచవలయును.**

## వివాహ వేదికా లక్షణము

గీ. వెలుపు నిలువును నాల్గుచే-తులును నొకటి
పొడవువేదిక యింటిలో-యెడమ దిశను
చవికె యొనరించి చౌపద-సరణి గూర్ప
విభవము లొసంగు వైవాహ-వేదియందు.

**తా. వెడల్పు నాలుగు హస్తములును, నిడుపు నాలుగు హస్తములు యెత్తు ఒక హస్తము గలదై యుండవలయును. ఇంటికి యెడమవైపున గట్టి చౌపద చప్పరంబున నాలుగు మూలలను స్తంభములు కట్టవలయును.**

## కూవ ఖనన స్వరూప లక్షణము

సీ. ఈశాన్యమన వృద్ధి-యే ప్రొద్దు నమరును
పొలు పొంద దూర్పున- గలిమిజెందు
నాగ్నేయమున బుద్ర - హరణంబు గావించు
శమను దిక్కుననున్న-సతికి నష్టి
నిరృతి దిశయందు-నిజము మృత్యుభయంబు
పశ్చిమంబున గల్గు-భాగ్య మెపుడు

వాయవ్యమున వచ్చు - వైరులచే బుధ
యక్షేశు దిశలోన - నల్ప సుఖము

గీ. మధ్యమంబున ద్రవ్యంబు - మడిసిపోవు
నవని నీరీతి దిక్కుల - నరసి త్రవ్వ
వలయు బావుల నిలలోన - నెలవు దెలిసి
సుగుణులై నట్టి మానవుల్ - నిగమవేద్య !

**తా. గృహమునకు ఈశాన్యభాగమున బావిని త్రవ్విన మేలు గలుగును. తూర్పున సంపదలు వర్ధిల్లును. ఆగ్నేయమున పుత్రులు నశించుదురు. దక్షిణమున భార్యకు హాని. నిరృతియందు ప్రాణ భయము గలుగును. పడమట సకల భాగ్యములును పొసగించును. వాయవ్యమునందు శత్రు బాధలు గలుగును. ఉత్తరపు దిశ అల్ప సౌఖ్యము సమకూరును. ఇంటికి నడిమిన బావిని త్రవ్విన ద్రవ్యహాని తప్పక సంభవించును.**

## ఉద్యానవన లక్షణము

సీ. ద్రాక్షా పనస నింబ దాడి మాశ్వత్థ చం-పక పాటలీతరు బంధు జీవ
నారికేళాశోక నారంగ వకుళ ఖ-ర్జూర పున్నాగ జం బీర తిలక
మల్లికా జాజీ సమన్విత సులతాంచి-తంబైన గేహాంగ ణంబుశుభము
శ్రీవనంబగు బదరీద్వయ ప్లక్షము-లుత్తరంబున శుభం బొదవు మేడి

గీ. మఱ్ఱి రావులు నలుతట్ల - మంచిదండ్రు
ఆగిశ మాదీఫలద్రుమ-మరటి జెముడు
పసుపులోగిట నిడియది-ప్రబలమైన
నచట గీడుబొసంగు బ-ద్మాయతాక్ష

**తా. ద్రాక్ష, పనస, వేము, దానిమ్మ,నశ్వత్థము, సంపెంగ, పోక, ఖర్జూర, పొన్న,నిమ్మ, తిలకము, మల్లిక, జాజి మున్నగు చెట్లు ముంగింట యందుండెనేని శుభస్కరంబగు. మఱ్ఱి, రావి,మేడి**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Vastu+Sangrahamu**

* * *